## కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలు – సర్వశిక్షా అభియాన్, వై.యస్.ఆర్.కడప జిల్లా నందు ఉద్యోగ అవకాశాలు (మహిళలకు మాత్రమే)

వై.యస్.ఆర్.కడప జిల్లాలో కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలల నందు పార్ట్ టైమ్ ప్రాతిపదికన పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పి.జి.టి)ల పోస్టులను భర్తీచేయుటకు ఈ క్రింది చూపబడిన ఖాళీలకు దరఖాస్తులు కోరడమైననది. ఆసక్తి గల అభ్యర్థులు 01-07-2019 నుండి 08-07-2019 వరకు సాయంత్రము 5 గంటల లోపల సర్వశిక్షా అభియాన్, కడప కార్యాలయము నందు దరఖాస్తును అందజేసి Acknowledgment ను పొందగలరు. గడువు దాటిన తరువాత వచ్చిన ధరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో స్వీకరించబడవు. వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల వరకు, SC, ST, BC అభ్యర్థులకు-44 సంవత్సరాలు, PHC అభ్యర్థులకు-49 సంవత్సరాలు. గౌరవ వేతనము ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము చెల్లించబడును.

గమనిక: బయోడేటా పై ధరఖాస్తు చేయుచున్న పోస్టుపేరును తప్పక వ్రాయవలెను. ఒక పోస్టుకు మించి ధరఖాస్తు చేయువారు విడివిడిగా ధరఖాస్తులు సమర్పించవలెను.

జతపరచబడినవి:

1) దరఖాస్తు ఫారం
2) విద్యార్హత, పోస్టుల ఖాళీలు, రోస్టర్ పాయింట్ తదితర వివరాలు www.ssakadapa.com మరియు www.kadapa.nic.in/notificationsmed.html వెబ్‌సైట్ నందు మరియు సర్వశిక్షా అభియాన్, కడప కార్యాలయము నోటీస్ బోర్డు నందు పొందుపరచడమైనది.

## సూచనలు:-

1) అభ్యర్థి వయస్సు 18 సంవత్సరముల నిండి నాటికి 39 సంవత్సరములు లోపు ఉండవలెను. అయితే SC/ST/BC అభ్యర్థులు 44 సం॥లోపు వుండవలయును మరియు దివ్యాంగులు (PH) అభ్యర్థులు వయస్సు 49 సం॥లోపుగా వుండవలయును.

2) వైద్య ధృవీకరణ పత్రమును జిల్లా సదరమ్ మెడికల్ బోర్డు వారిచే పొంది ఉండవలెయును.

3) ఒకే అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడి విడిగా ధరఖాస్తు చేయవలెను.

4) అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు తమ విద్యార్హతల ధృవీకరణ పత్రాలు మరియు స్థిర నివాస ధృవీకరణ పత్రాలు మరియు అవసరమైన పత్రాలు అన్నీ జతపరచాలి.

5) దివ్యాంగ అభ్యర్థులు పై వాటితో పాటు వైద్య ధృవీకరణ పత్రం తప్పని సరిగా జతపరచాలి.

6) అసంపూర్తి ధరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు.

7) పూర్తి చేసిన అప్లికేషన్ ఫారంను అవసరమగు ధృవపత్రా ప్రతులతో పాటు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించి ధరఖాస్తును 8వ తేది ఏప్రిల్-2019 తేది సాయంత్రం 5.00 గంటల లోగా  జిల్లా ప్రాజెక్టు అధికారిణి, సర్వశిక్షా అభియాన్, మీ-సేవా కాంపౌండు, ఎన్.జి.ఓ కాలనీ, కడప వారి కార్యాలయములో అందజేసి అకనాలెడ్జ్ పొందవలెను. గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి ధరఖాస్తులు మరియు ధృవపత్రములు స్వీకరించబడవు.

8) ఏ కారణము తెలుపకుండానే పైన తెల్పిన పోస్టుల భర్తీ ప్రక్రియను నిలుపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్ & ఛైర్మన్, వై.యస్.ఆర్.కడప జిల్లా/ ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షా అభియాన్, కడప వారికి కలవు.